

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,4 జనవరి 2026
8 పేజీలు



## అన్నవరంలో అధికారుల

# అవినీతి వ్రతం

### పురోహితుల కళ్ళకు గంతలు కట్టి లక్షల స్వాహా



సిబ్బంది లేక ఖాళీగా ఉన్న వ్రతాల సెక్షన్..

- నిద్రపోతున్న నిఘా-ఆడిట్ వ్యవస్థలు
- వ్రతాల సెక్షన్‌లో ముగ్గురు అధికారులు ఏకంపై తీవ్ర అనుమానాలు..!
- సవితాల వీర వెంకటరమణ పాత్ర ఏమిటి?
- లోతైన విచారణ చేస్తున్నా.. దోషులను వదిలిపెట్టేది లేదు : ఈవో

కోరిన కోర్కెలు తీర్చే సత్యదేవుని క్షేత్రం అన్నవరంలో, భక్తి ముసుగులో కొందరు అధికారులు సాగించిన లక్షల దోపిడీ బినామీ భాగోతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.నిత్యం చెమటోడ్చి స్వామి వారి సేవలో తరించే వ్రత పురోహితుల రెమ్యున రేషన్‌ను, నకిలీ ఆధార్‌లతో సృష్టించిన దొంగ ఖాతాలకు మళ్లిస్తూ వ్యవస్థీకృత దోపిడీకి తెరలే పారు. సాఫ్ట్‌వేర్‌ను మ్యాన్యువల్‌గా మార్చి, ఆడిట్ కళ్లుగప్పి సాగుతున్న ఈదందా వెనుక ఉన్న ఆ'పెద్ద తలకాయలు' ఎవరో తేలాల్సి ఉంది. కంచే చేను మేసిన చందంగా, రత్నగిరి పవిత్రతను కాపాడాల్సిన వారే సామాన్య భక్తుల నమ్మకాన్ని దొంగదారి పట్టించడం ఆధ్యాత్మిక లోకాన్ని విస్మయానికి గురిచేస్తోంది. ఈ నిలువు దోపిడీపై తక్షణమే క్రిమినల్ విచారణ జరిపి, అక్రమార్కులను కఠినంగా శిక్షించడమే కాక, స్వామివారి సొమ్మును పైసాతో సహా రికవరీ చేయాలి. వ్రతం ఒకరిది..ఫలం మరొకరిది అన్నట్లుగా సాగిన ఈచీకటి సామ్రాజ్యాన్ని ప్రక్షాళన చేయడమే ఇప్పుడు సత్యదేవుని భక్తుల అసలు డిమాండ్‌పై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశోధనాత్మక కథనం...

- మిగతా 2 లో..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :



## పిఎంఎంఎస్‌వై పథకం క్రింద

# మత్స్యకారులకు బోటు ఇంజన్లు

### – 8 మందికి అందజేసిన ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు



**కాకినాడ/తాళ్ళారేవు,మేజర్‌న్యూస్ :** మత్స్యశాఖ ఆధ్వర్యంలో శనివారం చొల్లంగి గ్రామంలో హోప్ ఐలాండ్‌కి చెందిన 8 మంది మత్స్యకారులకు సముద్ర వేట బోట్లకు ఇంజన్లను ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం (పీఎంఎంఎస్వై) ద్వారా సబ్సిడీపై ప్రభుత్వ విప్,ముమ్మడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు అందజేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు..హోప్‌ఐలాండ్‌లోమిగిలిన మత్స్యకారులకు కూడా త్వరలో ఇంజన్లు రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ ప్రాంత మత్స్యకారులకు త్రాగునీరు, కరెంటు ఇతర సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మత్స్యకారులకు ఉపయోగపడే మరిన్ని పథకాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు మాట్లాడుతూ.. జిల్లాలో తొలిసారిగా తాళ్లరేవు మండలంలోనే సముద్ర చేపల వేటలో ఉపయోగించే బోట్లకు ఇంజన్లను మత్స్యకారులకు సబ్సిడీపై అందించడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఇంజన్ యూనిట్ విలువ రూ.83,300 కాగా ఇందులో 40శాతం మొత్తాన్ని లబ్ధిదారులకు సబ్సిడిగా

- తరువాయి 2లో..

## మహిళలకు సురక్షిత పని

# వాతావరణం కల్పించాలి

: మహిళా కమిషన్ చైర్మన్ రావిపాటి శైలజ
-పని విభజనలో లింగ వివక్ష వద్దు
-విద్యతో పాటు నైతిక విలువలు ముఖ్యం
-మహిళల హక్కులపై అవగాహన పెరగాలి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** మహిళలు పనిచేసే ప్రతి చోటా సురక్షితమైన మరియు ఒత్తిడి లేని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రమహిళాకమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రావిపాటి శైలజఅన్నారు. శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ప్రసంగించారు. నేటి తరం మహిళలు వృత్తిపరమైన బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా సమతుల్యం చేస్తున్నారని, ఈ క్రమంలో కుటుంబసభ్యులు మరియు తోటి ఉద్యోగుల సహకారం వారికి ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఇంకా కొనసాగుతున్న లింగ వివక్షను రూపుమాపాలని, పని విభజనలో ఆడ-మగఅనే తేడా లేకుండా సమానత్వం పాటించేలా ప్రజల దృక్పథంలో మార్పు రావాలని ఆమె ఆకాంక్షించారు.మహిళలు తమకు రాజ్యాంగబద్ధంగాలభించిన హక్కులు మరియు ప్రయోజనాలపై పూర్తి అవగాహన కలిగిఉండాలనిశైలజ సూచించారు .ముఖ్యంగా విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా

- తరువాయి 2లో..

# అన్నవరంలో అధికారుల అవినీతి వ్రతం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**
నిత్యం వేల సంఖ్యలో సత్యనారాయణస్వామి వ్రతాలు జరిగే అన్నవరం క్షేత్రం ఇప్పుడు ఒక భారీ కుంభకోణానికి వేదికైంది. పురోహితుల రెమ్యునరేషన్‌లో 40 శాతం వాటాను దొంగదారి పట్టించి, బినామీల ఖాతాలకు మళ్లించి లక్షలాది రూపాయలు నొక్కేయడం క్షమించరాని వ్యవస్థీకృత నేరం. ఈ భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని వ్రతాల సెక్షన్‌లో ఉన్న ముగ్గురు అధికారులపై పూర్తి విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షావించాలనే డిమాండ్ వెల్లువెత్తుతోంది.

**1. వ్యవస్థీకృత కుట్ర :**
ఈ కుంభకోణం ఒక వ్యక్తితో సాధ్యమయ్యేది కాదు. ఇందులో ఐటీ విభాగం, అకౌంట్స్ సెక్షన్ మరియు గత ఈవో సుబ్బారావు సమన్వయం కనిపిస్తోందని తెలుస్తోంది.

**– నకిలీల సృష్టి:** వ్రతాలు చేయని వ్యక్తులను, మాజీ ఉద్యోగులను పురోహితులుగా చూపడం వెనుక లోతైన ప్లాన్ ఉందా...

**-సాఫ్ట్‌వేర్ ట్యాంపరింగ్ :** ఆటోమేటిక్ వ్యవస్థను మ్యాన్యువల్‌గా మార్చడం అంటే, అక్రమాలకు గేట్లు బార్లా తెరవడమే. పాస్‌వర్డ్స్ ఎవరి దగ్గర ఉన్నాయి? ఆడిట్ టీమ్ కళ్లు ఎందుకు కప్పబడ్డాయి?

**2. ఆడిట్ అండ్ విజిలెన్స్ వైఫల్యం :**
వ్రతాల సెక్షన్‌లో కొన్ని నెలలుగా లక్షలాది రూపాయలు పక్కదారి పడుతుంటే దేవస్థానం అంతర్గత ఆడిట్ వ్యవస్థ ఏం చేస్తోంది? ప్రతినెలా బిల్లులపై సంతకాలు చేసే ఏఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ స్టెనో సుబ్రహ్మణ్యాలు ఈనకిలీ పేర్లను ఎందుకు గుర్తించలేదు? ఇది అధికారుల అసమర్థతా లేక అక్రమార్కులతో చేతులు కలిపిన వైనమా?

**3. చట్టం ఏం చెబుతోంది?**
ఈ దారుణమైన దోపిడీపై కేవలం అంతర్గత విచారణ జరిపి వదిలేస్తే సరిపోదు. చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ సొమ్ము నమ్మకద్రోహంపై సెక్షన్ 409, వ్రత పురోహితులను మోసంపై సెక్షన్ 420 ఏ, నకిలీ పత్రాలు సృష్టించడంపై సెక్షన్ 468 మరియు అవినీతి కుట్రపై సెక్షన్ 120 బి కింద తక్షణమే ఈవో త్రినాథరావు పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

**ప్రజల,భక్తుల డిమాండ్ – 'సూర్య' విశ్లేషణ :**
అన్నవరం లాంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి అక్రమాలు జరగడం క్షమించరాని నేరం. కేవలం కింది స్థాయి సిబ్బందిని బలిపశువులను చేసి వదిలేయకుండా :

**– ఫోరెన్సిక్ ఆడిట్ :** గత ఐదేళ్ల లావాదేవీలపై సమగ్రవిచారణ జరపాలి.

**– ఆస్తుల జప్తు :** బినామీ ఖాతాలకు వెళ్లిన ప్రతి పైసాను అధికారుల నుంచి రికవరీ చేయాలి.

**– బహిష్కరణ :** ఈ అక్రమాల్లో భాగస్వాములైన అధికారులను తక్షణమే విధుల్లోంచి తొలగించి, క్రిమినల్ విచారణ వేగవంతం చేయాలి.

**ముగింపు :**"దేవుడి సొమ్ము తిన్న వాడు అరగించుకోలేడు" అన్నది పెద్దల మాట. కానీ చట్టం ఆ సొమ్మును వెలికితీసి, దోషులను కటకటాల్లోకి నెట్టినప్పుడే భక్తుల నమ్మకం నిలబడుతుంది.ప్రస్తుత ఈవో త్రినాథరావు ఈవిషయంలో ఎంతకఠినంగా వ్యవహరిస్తారనేది ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.

**విచారణ ముమ్మరం చేశాం : ఈవో వేంద్ర త్రినాథరావు**
అన్నవరం వ్రతాల సెక్షన్‌లో రూ.కోటి కుంభకోణంపై ఈవో వేంద్ర త్రినాథరావు విచారణ ముమ్మరం చేశానని, అక్రమాలపై లోతైన పరిశీలన జరుగుతోందని, దేవుని సొమ్మును పూర్తిగా రికవరీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బినామీ ఖాతాలను వెరిఫై చేస్తున్నామని, ఈ దోపిడీ వెనుక ఉన్న వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు.

# అర్జీదారుల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**– జాయింట్ కలెక్టర్ నిశాంతి**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** అర్జీదారుల సమస్యలను ఆయా శాఖలకు సంబంధించిన కౌంటర్లలో సజావుగా నమోదు చేస్తూ అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సత్వరమే స్వీకరించి పరిష్కరించేందుకు నిర్దిష్టమైన కౌంటర్లను నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి అధికారులు ఆదేశించారు. శనివారం సాయంత్రం గోదావరి భవన్ నందు వివిధ శాఖల అర్జీలు నమోదు కొరకు ఏర్పాటుచేసిన కౌంటర్లను ఆమె స్వయంగా పరిశీలించి నిర్వహణపై తగు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఒక పద్ధతి ప్రకారం చట్టబద్ధంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు నిర్వహించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకొని అర్జీదారులు తమ తమ సమస్యలను రాతపూర్వకంగా సమర్పించి నమోదు చేసుకుంటూ అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కార మార్గాలు పొందాలన్నారు. రెవెన్యూ శాఖ, పంచాయతీ రాజ్, మునిసిపల్ శాఖ, విద్య శాఖ, వైద్య & ఆరోగ్య శాఖ, వివిధ సంక్షేమ శాఖలు కౌంటర్లను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజావేదిక ద్వారా ప్రతి అర్జీని క్షుణ్ణంగా విచారించి నూటికి నూరు శాతం పరిష్కారం మార్గాలను చూపుతూ అర్జీదారులలో విశ్వసనీయతను పెంపొందించాలన్నారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియకై సంబంధిత శాఖ కౌంటర్ల నాశ్రయించి వారి సహకారంతో నమోదు చేసుకుని అధికారులతో దృష్టికి తెచ్చి తగు పరిష్కార మార్గాలు పూర్తిస్థాయిలో పొందాలన్నారు. అవసరమైన పత్రాల ప్రతులు జత చేయాలన్నారు.

కౌంటర్లో దరఖాస్తు నమోదు చేసి రిజిస్ట్రేషన్ నంబర్ జారీ చేయబడుతుందన్నారు. నమోదు చేసిన దరఖాస్తులు సంబంధిత శాఖ అధికారులకు పంపించబ డతాయన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో సమస్య పరిష్కార చర్యలు చేపట్టబడతాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నమోదు చేయాలని పరిష్కార్ మార్గాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కొత్త మాధవి, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే.విశ్వేశ్వరరావు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



పెరవలి, మేజర్ న్యూస్ : తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘ సంస్కర్త, రచయిత్రి, స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా డిసెంబర్ 3 వ తేదీ శనివారం పెరవలి మండల వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖండవల్లి మండల పరిషత్ పాఠశాల మహిళా ఉపాధ్యాయుని జి.అనురాధను స్థానిక ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత జి.అనురాధ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయుని మహిళా విద్య విధాత సంఘసంస్కర్త, సాంఘిక ఉద్యమ స్ఫూర్తి ప్రదాత స్త్రీల విముక్తి ఉద్యమ నిర్మాత గొప్ప దార్శనికురాలు, తన జీవితాన్ని మహిళల చదువు కోసం త్యాగం చేసిన మహా త్యాగమూర్తి స్త్రీ చదువు పట్ల అప్పటి భారతదేశంలో ఉన్న ఆంక్షలు మూఢవిశ్వాసాలు, మూఢనమ్మకాలు, హెచ్చుతగ్గులు, కులవైషమ్యాలు, పురుషాధిపత్యం వంటి వాటికి తట్టుకొని నిలబడి, ఎదిరించిన విప్లవ మూర్తి భర్త సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే మార్గదర్శకత్వంలో చదువుకొని అనేక వందల పాఠశాలను స్థాపించి, భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన గొప్ప యోధురాలు సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా వారి బాటలో నడుస్తున్న మహిళా ఉపాధ్యాయినీలందరికీ సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాన్ని గుర్తు చేస్తున్నానన్నారు.

# పిఎంఎంఎస్‌వై పథకం క్రింద మత్స్యకారులకు బోటు ఇంజన్లు

మొదటిపేజీ తరువాయి

అందిస్తున్నారని ఆయన వివరించారు. మత్స్యకారులకు వలలు, బోట్లు, ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలు కూడా అందిస్తామని తెలిపారు. చొల్లంగి గ్రామంలో ఆక్వా పార్కు ఏర్పాటుకు ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించామని, జిల్లాలో ఆక్వా పార్కు ఏర్పాటు జరిగితే కాకినాడ జిల్లా ఆక్వా రంగంలో మరింత ప్రగతి సాధిస్తుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో తాళ్ళరేవు మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఎం.లావణ్య, తాళ్ళరేవు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి వి.అనురాధ దేవి, ఇతర సిబ్బంది హోప్ ఐలాండ్ మత్స్య సహకార సంఘ సభ్యులు మచ్చ భాగరాజు, మల్లాడి శ్రీను, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు సురక్షిత పని వాతావరణం కల్పించాలి

మొదటిపేజీ తరువాయి

మార్గనిర్దేశం చేయాలని కోరారు. విద్యతో పాటు నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ద్వారానే బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడం సాధ్యమ వుతుందని ఆమె స్పష్టం చేశారు. అంతేకాకుండా, ప్రస్తుత కాలంలో మహిళలు 'ఫైనాన్షియల్ లిటరసీ' (ఆర్థిక అక్షరాస్యత)పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆమె గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారి కృష్ణవేణి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్.కె.,ఐసీడీఎస్ పీడీ టి.శ్రీదేవి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తిని కాపాడిన కూనవరం వైద్యులు



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలం కోతుల గుట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాణ ప్రాయస్థితిలో ఉన్న వ్యక్తికి కూనవరం సిహెచ్ సీలో ఎమర్జెన్సీగా ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. కూనవరం మండల కేంద్రంలో నివాసం ఉంటున్న కూనారాపు రంగారావు అనే వ్యక్తికి ఆకస్మికంగా మూత్ర ద్వారం మూసుకుపో వడంతో ఇబ్బంది పడ్డాడు. గమనించిన అతని కుటుంబ సభ్యులు రాత్రి కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. వెంటనే సీ. హెచ్. సీ. సూపరింటెండెంట్ జనరల్ సర్జన్ డా.కె.మహేష్ బాబు పేషెంట్ పరిస్థితి చూసి వెంటనే ఆపరేషన్ చేయాలని లేకపోతే ప్రాణానికే ప్రమాదమని తెలిపారు. వెంటనే కూనవరం ఆసుపత్రిలో రంగారావుకు ఆపరేషన్ చేసి ప్రాణపాయస్థితి నుంచి బయటవేశారు. ఇలాంటి కేసులు అరుదుగా జరుగుతాయని ఎమర్జెన్సీ సర్క్యూమిసిషన్ కేసుగా అంటారని జనరల్ సర్జన్ డా.కె.మహేష్ బాబు తెలిపారు. ఈ వ్యక్తికి డా.ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆపరేషన్ చేసినట్లు ఆయన తెలిపారు.

## అనుమతులు లేకుండా ఖాళీ స్థలాల విక్రయంపై ఫిర్యాదు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్నం జగ్గమ్మగారి పేటలోని సర్వే నెంబరు 8/3కు చెందిన ఖాళీ స్థలాన్ని డీటీసీపీ, మున్సిపల్ అనుమతులు లేకుండా ఇళ్ల స్థలాలుగా విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ విషయంపై స్థానిక వైఎస్ఆర్‌పి కౌన్సిలర్ నేతల హరిబాబు సామర్లకోట మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్యకు శనివారం అధికారికంగా ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల విక్రయం చేయడం వల్ల ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని హరిబాబు తెలిపారు. ఈ వ్యవహారంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, చట్టాలను అతిక్రమించిన వారిపై కఠిన శిక్షలు విధించాలని మున్సిపల్ అధికారులను కోరారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




**రావులపాలెం,మేజర్ న్యూస్ :** సామాజిక విప్లవోద్యమ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని శనివారం మండల పరిధిలోని వెదిరేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ బదుగు సుబ్బాయమ్మ ఆధ్వర్యంలో జరగగా ప్రముఖ పారిశ్రామికవేత్త విక్టరీ సంస్థల అధినేత విక్టరీ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారణజన్మురాలు సావిత్రిబాయి పూలే అని అటువంటి మహనీయురాలు యొక్క జయంతి కార్యక్రమంలో నేను పాల్గొనడం సంతోషకరమని, సాధారణంగా ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాలు ఎక్కువ శాతంలో ఉంటారని వారి యొక్క చదువుల విషయంలో తన వంతు సహాయ సహకారం అందిస్తానని, అదే సమయంలో వారి ఆరోగ్యం పట్ల అనేక కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్యవంతంగా ఉండేందుకు కూడా కృషి చేస్తానని వారు పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు యొక్క మార్గదర్శకాలను అనుసరించి నడుచు కోవాలని ఇటువంటి మహనీయులు యొక్క చరిత్రను తెలుసుకుని మీరు కూడా భవిష్యత్తులో మహోన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అలాగే మరొక అతిథులు డాక్టర్ రేవతి, అపర్ణ, డాక్టర్ విశ్వనాథు లు హాజరయ్యి విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. వీరు దంత వైద్యులు కావడంతో వారికి దంత వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధను విద్యార్థులకు వివరించి టూత్ పేస్టులు, బ్రెష్‌లను అందించారు. అలాగే దంత వైద్య ట్రీట్మెంట్ అవసరమైన వారికి ఖర్చులు విక్టరీ వెంకట్ రెడ్డి అందిస్తున్నారని వారు తెలియజేశారు. సిఆర్పి విద్యార్థి విభాగంనకు చెందిన రుద్రరాజు ఆంజనేయులు రాజు మాట్లాడుతూ పాఠశాలల్లో తరచు వైద్య క్యాంపులు నిర్వహించి వారికి కావలసిన మందులను ఉచితంగా అందించేందుకు తాము కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎస్ఎంసి చైర్మన్ సుబ్బాయమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల చరిత్రను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వి.మురళీకృష్ణ, ఎంఈఓ శ్రీనివాసరాజు రాంప్రసాద్, పిఈటి ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి,సర్వారాయుడు,విశ్వనాథం, సిఆర్సి బృందం, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

**– యం.కన్నప్ప రాజు, జి.అప్పలరాజు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు బానిస అయ్యి జీవితలను నాశనం చేసుకోవద్దు అని ఎటపాక సీఐ యం.కన్నప్ప రాజు, ఎటపాక ఎస్సై జి.అప్పలరాజు అన్నారు. శనివారం మాదక ద్రవ్యాల నిర్మూలన, గంజాయి వినియోగం వలన కలిగే నష్టాల గురించి ప్రజల్లో అవగాహనా పెంపొందించే లక్ష్యంగా పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలో ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ యం.కన్నప్ప రాజు, ఎటపాక సబ్ ఇన్స్పెక్టర్ జి.అప్పలరాజు ఆధ్వర్యంలో ఎటపాక వైటీసి విద్యార్థులు, కస్తూరిబాయి ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహి ంచడం జరిగింది. అందులో భాగంగా ఎటపాక పోలీస్ స్టేషన్ నుంచి ఎటపాక సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భ ంగా ఎటపాక సీఐ యం.కన్నప్ప రాజు, ఎటపాక ఎస్సై జి.అప్పలరాజు మాట్లాడుతూ యువత గంజాయి లాంటి మాదక ద్రావ్యాలకు బానిస అయ్యి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని, మాదక ద్రావ్యాల వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, కావున యువత మాదక ద్రావ్యాలకు దూరంగా ఉండాలని, యువత విద్యతో పాటు, క్రీడలలో పాల్గొన్నాలి అని, భవిష్యత్తు పట్ల దృష్టి పెట్టాలని, వారి భవిష్యత్తు వారి చేతులో ఉందని, యువత సమాజ అభివృద్ధికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, వైటీసీ సిబ్బంది, కస్తూరిబాయి ఆశ్రమ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జెఎన్టీయుకెలో "అవాంటెల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" ప్రారంభోత్సవ కార్యక్రమం

**కాకినాడ,మేజర్‌న్యూస్ :**జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో సిగ్నల్ ప్రాసెసింగ్ & కమ్యూనికేషన్స్ రంగంలో "అవాంటెల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని 04 జనవరి 2026 (ఆదివారం) ఉదయం 11.00 గంటలకు జేఎన్టీయూకే కాకినాడ క్యాంపస్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో నిర్వహించనున్నట్లు విభాగాధిపతి డా.బి.లీల కుమారి తెలిపారు. అవాంటెల్ లిమిటెడ్ సంస్థ దేశంలోనే ప్రముఖ డిఫెన్స్, ఏరోస్పేస్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీల రంగంలో పరిశోధన, డిజైన్ మరియు తయారీ సేవలు అందిస్తున్న సంస్థగా గుర్తింపు పొందిందని ఆమె పేర్కొన్నారు. ఈ సంస్థ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈసెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ఆధునిక శిక్షణ, ప్రాక్టికల్ నైపుణ్యాలు మరియు పరిశోధన అవకాశాలు లభించనున్నాయని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్ర మానికి జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కే. ప్రసాద్ మరియు అవాంటెల్ లిమిటెడ్ సంస్థ స్థాపకుడు మరియు సీఎండీ డా.ఏ.విద్యాసాగర్ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని, అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు ఈకార్యక్రమంలో పాల్గొననున్నారని విభాగాధిపతి వెల్లడించారు.

# ఘనంగా రుద్రాభిషేకము



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక గోడారి గుంట జర్నలిస్టు కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిర ప్రాంగణంలో శనివారం నాడు పుష్య శుద్ధ పౌర్ణమి మరియు ఆరుద్ర నక్షత్ర సందర్భంగా ఉమా సాంబశివ స్వామివారికి రుద్రాభిషేకము వేద పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ స్వామికి భక్తుల గోత్రనామాలతో విశేష పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉమా సాంబశివస్వామికి పంచామృతాభిషేకము, సుగంధ ద్రవ్యాలతో అభిషేకము, నమకం చమకంతో రుద్రాభిషేకము చేశారు. ఈ సందర్భంగా వేద పురోహితులు మద్వేష్ మాట్లాడుతూ పౌష్య శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆరుద్ర నక్షత్రం కలిసి రావడంతో విశేష పర్వదినంగా ప్రస్తావిస్తూ ఈరోజు శివ కేశవుల పూజ మరియు దర్శనం ఎంతో పుణ్యప్రదం అన్నారు పౌర్ణమి రోజున సత్యనారాయణ స్వామి వ్రతం జరగడం కూడా విశేషం అన్నారు. భక్తులందరికీ ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో తంగమణి, మౌనికలు దాసరి కీర్తనలను ఆలపించగా, యాతగిరి రఘోత్తమ, రమారమణి, పరశురాం, రేగడమిల్లి కృష్ణమూర్తి, పన్యాల బుజ్జి, బారు గోవిందరావు తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పుష్కలంగా ఎరువుల నిల్వలు

**– జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో రబీ సీజన్ సాగుకు సంబంధించి రైతుల అవసరాలను తీర్చేందుకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ శనివారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, రవాణా, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్ మరియు సహకార శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం 4,669 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు ఎరువుల కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 15,221 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు ఆయన వెల్లడించారు. నిప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వల వివరాలను పరిశీలిస్తే, ప్రైవేటు రిటైల్ డీలర్ల వద్ద 2,444 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 1,157 మెట్రిక్ టన్నులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద 614 మెట్రిక్ టన్నులు, ఏపీ మార్క్‌ఫెడ్ వద్ద 400 మెట్రిక్ టన్నులు మరియు ప్రైవేటు హోల్ సేల్ డీలర్ల వద్ద 53 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉంది. ఎరువుల పంపిణీలో పారదర్శకత ఉండాలని, ఎక్కడా కృత్రిమ కొరత సృష్టించినా లేదా ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మండలాధ్యక్షులు, వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని, నిల్వల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చూడాలని సూచించారు. రైతులకు యూరియా వినియోగంపై విస్తృత అవగాహన కల్పించాలని, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, లీగల్ మెట్రాలజీ డీసీ జనార్ధన రావు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ,
ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు,
మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# లక్ష్య సాధనతో నేటి విద్యా విధానం

– డాక్టర్ కాదా



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నేటి తరంతో పాటు రానున్న తరాన్ని విలువలతో కూడిన వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో పేరెంట్స్ పాత్ర ప్రధానంగా ఉంటుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, సత్య స్కాన్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఐఎంఏ కాకినాడ చాప్టర్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ నేటి విద్యా విధానం లక్ష్యంగా కొనసాగుతోందని అన్నారు. దీని వల్ల మానసిక పరిస్థితి సరిగా లేక ఆలోచనా విధానం స్వతంత్రంగా వుండడమే అనేక సమస్యలకు కారణ మారుతోందని అన్నారు. పేరెంట్స్ పిల్లలతో కలిసి ప్రయాణం చేయవలసిన అవసరం ఉందని ఆ సమయంలో వారి ఆలోచన విధానం గ్రహించేందుకు అవకాశం ఉంటుందని డాక్టర్ కాదా వెంకటరమణ అన్నారు. పిల్లల కోసం తమ జీవితాన్ని త్యాగం చేసి వాళ్ళ అభివృద్ధికి ఎంతో పాటు పడ్డామన్న ఆలోచన విధానం వారి నుండి తిరిగి ఆశించే క్రమంలో వృద్ధాశ్రమాలకు చేరుతున్నారన్న ఆవేదనను ఆయన ప్రస్తావించారు. యువతి యువకులు సన్మార్గంలో పయనించేందుకు పేరెంట్స్‌తో పాటు సామాజిక బాధ్యత కూడా అందరిపైనా ఉందన్నారు. విలువలతో కూడిన అధ్యయనం మరియు బోధన చిన్నతనం నుండే నేర్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ హాస్పిటల్ అనంతరం ప్రతిరోజు సుమారు గంటపాటు పుస్తక పఠనం అలవాటుగా చేసుకోవడం జరిగిందని దానిని చూసిన తన కుమారుడు కూడా పుస్తక పఠనం వైపు దృష్టి మరల్లచడం జరిగిందన్నారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన బుక్ ఫెస్టివల్‌లో నాలుగు పుస్తకాలు కొనుగోలు చేసి తన కుమారుడు తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. పుస్తక పఠనం వల్ల సెల్ ఫోన్ వినియోగం కొంతమేర తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు.

కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ రామకృష్ణ, జోగా చంద్రరావు, బదిరెడ్డి వెంకన్న, మాచారెడ్డి రెడ్డి, సత్తి రవిరెడ్డి, తాళ్లూరు శ్రీనివాసరాజు, లంక సాయిబాబు, చోడిశెట్టి పద్దరాజు, జీ.కె.శ్రీనివాస్, డా.పరశురామ్, సత్యమూర్తి, ఉమా మహేశ్వరరావు, నరహరిశెట్టి రవికృష్ణతోపాటు పలువురు పాల్గొన్నారు.

# జనసంద్రంగా వాడపల్లి క్షేత్రం





– భక్తవత్సలుడుకు భక్తుల నీరాజనాలు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కలియుగ వైకుంఠం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం స్వామివారికి నీరాజనం మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోంయింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావులు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. ప్రసాద వితరణ అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలేశ్వరం, ఏలూరు, రాజమహేంద్రవరం, గోకవరం, విజయవాడ, విశాఖపట్నం నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సీఐ విద్యాసాగర్ ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో ప్రతిష్టమైన బందోబస్తు నిర్వహించారు. స్వామివారి ఆదాయం రూ.50 లక్షలు సమకూరింది. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# సమాజ శ్రేయస్సుకు పాత్రికేయులు పాటుపడాలి

– జనహితైషి జ్యోతుల శ్రీనివాస్

**శంఖవరం, మేజర్ న్యూస్ :** సాయి ప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసును కత్తిపూడిలోని ఆయన సాయిప్రియా హోల్‌సేల్ ట్రేడ్స్ వాణిజ్య సముదాయపు కార్యాలయంలో “ది శంఖవరం (మండలం) ప్రెస్ క్లబ్” నూతన కార్యవర్గం శనివారం మర్యాదపూర్వకంగా కలిసింది. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ది శంఖవరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షుడు జక్కల నాగ సత్యనారాయణ, అధ్యక్షుడు రేలంగి దొరబాబు, ఉపాధ్యక్షుడు కోలా చంద్రరావు, కార్యదర్శి గుణపర్తి అపురూప్, సంయుక్త కార్యదర్శి బైరా రామారావుతో సహా మిగతా సభ్యులు శ్రీనివాసుకు తమను తాము పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రేలంగి దొరబాబు, కార్యదర్శి గుణపర్తి అపురూప్ లకు సాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించిన చిరు సత్కారం చేసిన జ్యోతుల శ్రీనివాస్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ ఘనంగా అతిథి మర్యాదలు చేశారు. గత దశాబ్దంన్నర కాలంగా పిఠాపురం, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లో నిరుపేదలకు ఇతోధిక సహాయం, సహకారాలను అందిస్తూ వస్తున్న వరవడిలో స్థానిక పాత్రికేయులకు



కూడా సాయిప్రియ సేవా సంస్థ తరఫున, అలాగే జనసేన పార్టీ తరఫున అండగా ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో తగు తోడ్పాటును అందిస్తామని జ్యోతుల శ్రీనివాస్ ఈ సందర్భంగా పాత్రికేయులకు అభయం ఇచ్చారు. సమాజ శ్రేయస్సుకు పాత్రికేయులు పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బోట్ల లోవరాజు, పులి రాధాకృష్ణ, దాసరి శ్రీనివాసరావు, నక్కా గంగా నాగేశ్వరరావు, బత్తిన తాతాజీ, గొర్లి నాగేశ్వరరావు, నక్కా శ్రీనివాసరావు, మేకల కృష్ణ, పర్వత రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

– జిల్లా రెవెన్యూ అధికారి హెచ్చరిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల నిర్వహణలో ప్రోటోకాల్ నిబంధనలను విస్మరిస్తే సహించేది లేదని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు స్పష్టం చేశారు. శనివారం ఉదయం కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద సమావేశ హాలులో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వీఆర్వోలతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

**వివాదానికి కారణం :** శుక్రవారం పిఠాపురంలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన ‘నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ‘ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ప్రోటోకాల్ పాటించలేదనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రజాప్రతినిధుల ఫోటోల ఏర్పాటులో నిబంధనలు తుంగలో తొక్కడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవ్వడంతో, జిల్లా యంత్రాంగం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది.

అధికారులకు కీలక ఆదేశాలు :సమావేశంలో డి.ఆర్.ఓ వెంకట్రావు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు :

- **మార్గదర్శకాల అమలు :** అధికారిక కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు దక్కాల్సిన ప్రోటోకాల్ మర్యాదలపై ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలి.
- **ముందస్తు అనుమతి తప్పనిసరి :** ఫ్లెక్సీలు, బ్యానర్లు లేదా ఇతర ప్రదర్శన సామాగ్రిని సిద్ధం చేసేటప్పుడు, కలెక్టరేట్‌లోని ‘ప్రోటోకాల్ సెక్షన్’ నుండి తప్పనిసరిగా క్లియరెన్స్ తీసుకోవాలి.
- **జవాబుదారీతనం :** అధికారుల నిర్లక్ష్యం వల్ల అనవసర వివాదాలు, ఉద్రిక్తతలు చోటుచేసుకుంటే సంబంధిత అధికారులనే బాధ్యులను చేస్తూ శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాల ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారులపైనే ఉందని, నిబంధనల విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని ఆయన ఆదేశించారు.

# అంగన్వాడి వర్కర్స్‌గా పదోన్నతి పొందిన అంగన్వాడీ మినీ వర్కర్స్

– ఆర్డర్ కాపీలను అందజేసిన శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ అర్బన్ పరిధిలో అంగన్వాడి వర్కర్స్‌గా పదోన్నతి పొందిన 10 మంది అంగన్వాడీ మినీ వర్కర్స్‌కు జగన్నాధపురం శాసనసభ్యుల వారి క్యాంపు కార్యాలయం ఉంది నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డర్ కాపీలను కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు అంగన్వాడి మినీ వర్కర్స్కు అందజేశారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ నందు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి సహకరిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివో జ్యోతి, దయామని, శ్రీ గౌరీ, అరుణశ్రీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** నడిపల్లికోట గ్రామంలో ప్రాథమిక పాఠశాల నెంబర్ 2 యందు భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త స్త్రీ యొక్క విద్య మరియుహక్కుల కోసం ఎన్నో త్యాగాలు కృషి చేసి అనేక ఫలితాలను అందించిన మహాసాధ్వి సావిత్రిబాయి పూలేకి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పెదపోలు రాముడు, పాఠశాల చైర్మన్ పెనుమాక రాజేష్, వైస్ చైర్మన్ పెనుమాక అమ్మిులు, సామాజికవేత్త చిర్ర గోపాల్ కృష్ణ, ఉపాధ్యాయులు, పిల్లలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల అవమానం.. చరిత్రకే మచ్చ!

– జగ్గిరెడ్డి తీరుపై ఉవ్వెత్తున ఎగిసిన నిరసన జ్వాల




**కాకినాడ, మేజర్ న్యూస్ :** చరిత్ర గర్వించదగ్గ మహారాజు, తెలుగు భాషకు స్వర్ణయుగాన్ని అందించిన సాహిత్య సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలు. అటువంటి మహనీయుని చిత్రపటాన్ని కాళ్ళతో తొక్కి అవమానించడం అంటే.. అది కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు, తెలుగు జాతి గౌరవాన్ని, హిందూ సంస్కృతిని కాలరాయడమేనని కాపు పొలిటికల్ జె.ఎ.సి. నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి చేసిన ఈ చర్య ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను దుమారం రేపుతోంది. శనివారం కాకినాడ ఆర్.టి.ఒ. ఆఫీసు జంక్షన్ వద్ద ఉన్న రాయల విగ్రహం సాక్షిగా నిరసన సెగలు మిన్నంటాయి.

**నిరసన గళం : అరెస్టు చేయాల్సిందే!**

కాపు పొలిటికల్ జె.ఎ.సి. జిల్లా అధ్యక్షులు తుమ్మలపల్లి వాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో నేతలు జగ్గిరెడ్డి తీరును తీవ్రంగా ఖండించారు.

**సంస్కృతిపై దాడి :**

మహనీయుల విగ్రహాలను, చిత్రపటాలను గౌరవించడం మన సంప్రదాయం. కానీ, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి నీచమైన చర్యకు పాల్పడటం హిందూ సంస్కృతిని కించపరచడమే.

**తక్షణ అరెస్టు డిమాండ్ :**

జగ్గిరెడ్డిని వెంటనే అరెస్టు చేసి, కఠినమైన శిక్షలు అమలు చేయాలని నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**హెచ్చరిక :** ఒకవేళ ప్రభుత్వం ఈ విషయంలో వెనకడుగు వేస్తే, రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, దీని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

**చరిత్రను గౌరవించలేని వాడు.. నాయకుడు ఎలా అవుతాడు?**

"దేశభాషలందు తెలుగు లెస్స" అని చాటిన రాయలవారిని అవమానించిన జగ్గిరెడ్డిపై చొడిశెట్టి పుత్రయ్య, మాదేపల్లి రమణ, ఎలిశెట్టి రాజేష్ వంటి నేతలు మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం లేదా అహంకారంతో చరిత్రను అవమానిస్తే సహించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు.

"మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాల్సింది పోయి, ఇలాంటి విపరీత బుద్ధులతో వారిని అవమానించడం క్షమించరాని నేరం." – తుమ్మలపల్లి వాసు, జిల్లా అధ్యక్షులు, కాపు పొలిటికల్ జె.ఎ.సి. రాజకీయాలు ఏవైనా ఉండవచ్చు, కానీ జాతి గర్వించదగ్గ నేతలను గౌరవించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత. జగ్గిరెడ్డి వ్యవహారంపై ఇప్పుడు సామాన్య ప్రజలు కూడా సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్



**అమలాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై, తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా స్వీకరించి, అర్జీలలో తక్షణమే పరిష్కరించదగిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆనందరావు ఆదేశించి ంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయ వెంకటలక్ష్మి ప్రసాద్, కంకటల రామం, కడలి వెంకటేశ్వర్రావు, పెచ్చెట్టి విజయలక్ష్మి, బొర్రా వెంకటే శ్వరరావు, చింతా శంకరమూర్తి, బొర్రా వెంకటేశ్వరరావు, యాళ్ళ సతీష్, గండి దేవి హారిక స్వామి, గొల్ల కోటి విజయలక్ష్మి, నాగమా నస, కంచిపల్లి అబ్బులు, యెదిద శ్రీను, కర్రి రామస్వామి, గుత్తుల నాగేశ్వరరావు, నల్లా చిట్టి, నల్లా స్వామి, ఈతకోట నాగేశ్వరరావు, మాడ మాధవి, బొర్రా ఈశ్వరరావు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏగంజాయి జోలికి వెళ్ళకండి.. జీవితాలను పాడు చేసుకోకండి

– ఏఎస్‌పి హేమంత్

**చింతూరు, మేజర్ న్యూస్ :** గంజాయి జోలికి వెళ్ళవద్దని, వెళ్లి జీవితాలను పాడు చేసుకోవద్దని, రాష్ట్రవ్యాప్తంగా గంజాయికి వ్యతిరేకంగా జరిగే కార్యక్రమంలో భాగంగా చింతూరు ఏఎస్‌పి బొడ్డు హేమంత్, సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో అభ్యుదయ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. చింతూరులో శనివారం కల్లేరు అడ్డరోడ్డు నుండి ఎర్రంపేట, చింతూరు పోలీస్ స్టేషన్ మీదుగా రాజీవ్ గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గంజాయి వద్దు, దాని జోలికి వెళ్ళవద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దు అనే నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఎ.ఎస్.పి హేమంత్ మాట్లాడుతూ ఈ ర్యాలీ కార్యక్రమాలు 2025 నవంబర్ 11వ తేదీ నుంచి ఉన్నతాధికారులైన ఆంధ్రప్రదేశ్ డిఐజి, ఐజి, ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం వరకు నిర్వహిస్తున్నామని, ఈరోజు శ్రీకాకుళం జిల్లాలో జరిగే కార్యక్రమంతో ముగుస్తుందని తెలిపారు. గంజాయి సేవించడం, సాగు చేయటం, రవాణా చేయడం, రవాణా చేసే వారికి సహకరించటం నేరమని పేర్కొన్నారు. గత రెండేళ్లగా అల్లూరు జిల్లాలో 40 వేల కేజీల గంజాయి పట్టుబడిందని తెలిపారు. చట్ట ప్రకారం గంజాయి రవాణా అరికట్టడానికి ప్రజల, పౌరుల, రాజకీయ నాయకుల, మీడియా మిత్రుల సహకారం ఎంతో కావాలని కోరారు.



గంజాయి నిర్మూలనపై వ్యాసరచన స్థానిక ఏపీ ఆర్, డిగ్రీ కళాశాల, జిల్లా పరిషత్ హై స్కూల్, భాస్కర విద్యానికేతన్ హై స్కూల్ తదితర పాఠశాలలో పోటీలో నిర్వహించామని పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్నమాణిక్యం, భాస్కర విద్యానికేతన్ ప్రిన్సిపాల్, వేణుగోపాల్ పాఠశాలల కళాశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం



చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండల కేంద్రంలోని శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సవలం అమల అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవలం అమల మాట్లాడుతూ రాబోవు వేసవికి నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించారు. రాబోవు ఖరీఫ్ నకు విత్తనములు సరైన రీతిలో రైతులకు అందే విధంగా చూడాలని సమావేశంలో నిర్ణయించారు. జడ్పిటిసి మరియు అధికారులు, కార్యక్రమాలకు అందుబాటులో ఉండి ప్రోటోకాల్ పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రాలు, మరియు పాఠశాలలో ఉన్న రిపేర్ పనుల్ని వెంటనే చేయవలసిందిగా ట్రైబల్ వెల్ఫేర్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సుందం శ్రీనివాస్ దొర, గ్రామ పంచాయ తీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ కార్యదర్శులు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే



– కుంచే రమణారావు

**అమలాపురం. మేజర్ న్యూస్ :** మహిళలను విద్యావంతులుగా చేసేందుకు సమాజ కట్టుబాట్లను కాదనే సాహసాన్ని చేసి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరుపొందిన సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం అమలాపురం కౌండిన్య నగర్‌లోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి రమణారావు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. సావిత్రిబాయి పూలే ఆనాడు చేసిన సాహసం కారణంగా ఈనాడు పురుషుల కన్నా మిన్నగా మహిళలు అన్ని రంగాలలోనూ పురోగతి సాధిస్తున్నారని అన్నారు. సమాజంలో సగ భాగమైన మహిళా విద్యలో కీలక పాత్ర పోషించిన సావిత్రిబాయి పూలే చిరస్మరణీయులుగా మిగిలిపోతారని రమణారావు అన్నారు. కార్యక్రమంలో వైసిపి నేతలు కుడుపూడి శరత్ భూషణ్, కుడుపూడి శైలజ, మట్టపర్తి మురళీకృష్ణ, వేగిరాజు సాయి రాజు, తోట శ్రీను, మంగళంపల్లి అంజిబాబు, కుడుపూడి శాంతి భూషణ్, పినిపే జయరాజ్, నక్కా సంపత్ కుమార్, సరెళ్ళ రామకృష్ణ, దేవరపల్లి నరేష్, పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తేజోవతిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎటపాక టీడీపీ బృందం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** టీడీపీ అరకు పార్లమెంట్ నియోజక వర్గ అధ్యక్షురాలు ఎం.తేజోవతిని ఎటపాక టీడీపీ నాయకులు మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, అరకు పార్లమెంట్ కార్యదర్శి ముద్వా శ్రీనివాస్ బృందం రంపచోడవరం ఎమ్మెల్యే నివాసం వద్ద శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ముందుగా ఎమ్మెల్యే శిరీష దేవికి, నియోజక వర్గ అధ్యక్షురాలు తేజోవతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది. నూతన జిల్లా ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు. మండలంలోని పలు సమస్యలు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పదువులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీని నమ్ముకున్నవారికి ప్రత్యేక గుర్తింపు






**– అరకు పార్లమెంట్ తెదేపా అధ్యక్షురాలు తేజోవతి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని, పార్టీని నమ్ముకున్న వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెదేపా అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు ఎమ్.తేజోవతి అన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో శనివారం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్ ఆధ్వర్యంలో తెదేపా నియోజకవర్గం స్థాయి నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధ్యక్షురాలుగా నియమించిన తర్వాత పోలవరం జిల్లా రంపచోడవరంలో అడుగు పెట్టిన తేజోవతిని ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో తేజోవతి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజాసేవలో ముందుండాలని, సమిష్టిగా ముందుకు సాగుదామన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని పార్టీశ్రేణులు ఐక్యంగా ఉండాలన్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి నామినేటెడ్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులను పరిచయం చేశారు. అనంతరం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తానని తెలిపారు. కార్యకర్తల అభీష్టం మేరకు పని చేస్తానని పేర్కొన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకువెళ్లటంలో పార్టీ శ్రేణులు సంయుక్తంగా పని చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారి హయాంలో అభివృద్ధి సంక్షేమ రంగాల్లో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీలు అన్నీ అమలు చేశామన్నారు. పరిపాలన సౌలభ్యం రీత్యా పోలవరం జిల్లా చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీదే అన్నారు. ప్రతీ నెలా రెండో శనివారం, ఆదివారం మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానికంగా పరిస్కారం కాకపోతే తన దృష్టిలో పెట్టాలని సూచించారు.

తన వంతుగా పరిస్కార చర్యలు చేపడతా నని పేర్కొన్నారు. మరికొందరు వక్తలు మాట్లాడుతూ పార్టీ విధి విధానాలపై క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబురమేష్, ఏపీఐఐసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని, ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, జె.వెంకటరమణ, పల్లాల వెంకటరెడ్డి, పొత్తూరు కాంతారెడ్డి, గురుకు శేషు కుమార్, గోళ్ళ చంటిబాబు, జమాల్ ఖాన్, బొర్రా నరేష్, బొల్లా పుల్లయ్య, యడవల్లి భాస్కర్, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, కుంజం బాపన్నదొర, కె.పోశమ్మ, రత్నకుమారి, లోవమ్మ, రాంబాబు, మల్లేశ్వరరావు, సొసైటీ చైర్మన్లు పాము అర్జున్, మాగపు బాబురావు, సీనియర్ నాయకులు దంతులూరి శివాజీ రాజు, గణజాల తాతారావు, రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, మువ్వా శ్రీను, మధు, బాపిరాజు, మాజీ ఎంపీపీ తీగలప్రభ, బుల్లియమ్మ, వై.నిరంజనీ దేవి, చోటు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్త జనంతో కిక్కిరిసిన అన్నవరప్పాడు వెంకన్న ఆలయం

**–సుమారు 3000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ**



**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో డిసెంబర్ మూడో తేదీ శనివారం పర్వదినం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో వెంకన్న దర్శనానికి విచ్చేశారు. ధనుర్మాసం కావటంతో విశేషంగా భక్తులు వెంకన్న ఆలయానికి పోటెత్తారు. ఈ సందర్భంగా భక్తులకు ఏ విధమైన అసౌకర్యము కలగకుండా ధర్మకర్తల మండలి సభ్యులు మరియు దేవస్థానం సిబ్బంది తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఉదయం నుండి భక్తులకు ఉచిత ప్రసాద వితరణ మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడమైనది. సుమారు మూడువేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ఉచిత అన్న ప్రసాద వితరణ స్వీకరించారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. పరిసర గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమము వదలి గ్రామకాపురస్తులు చిటికెన లక్ష్మణరావు కుటుంబ సభ్యులు ఆర్థిక సాయంతో మరియు భక్తులు దాతల విరాళములతో అన్న ప్రసాద వితరణ జరిపించారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన జెసి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పెదబ్రహ్మదేవం గ్రామములో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణితో కలిసి హాజరై, రైతులకు నూతన పట్టాదార పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెదబ్రహ్మదేవం గ్రామ రైతులకు వారి వద్ద నున్న పాత పట్టాదారు పాస్ పుస్తకములు వెనక్కి తీసుకుని కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ పెదబ్రహ్మదేవం గ్రామములో మొత్తం 2941 పట్టాదారు పాస్ పుస్తకాలకుగాను నేడు 404 పట్టాదారు పాస్ పుస్తకాలులు పంపిణీ చేయుట జరిగిందన్నారు. సామర్లకోట మండలంలో మొత్తం 10,035 పట్టాదారు పాస్ పుస్తకాలకుగాను 811 పట్టాదారు పాస్ పుస్తకాలు మండలములోని వివిధ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి పంపిణీ చేయుటం జరుగుతుందన్నారు. గతములో యిచ్చిన ప్రభుత్వ పాలకుల ఫోటోలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారాని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రీసెర్వేల జరిగిన తప్పులను సరిచేసి ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులందరికీ అందజేస్తుందన్నారు. వాటిలో చిన్నపాటి సవరణలు, మార్పులు అవసరమైనచో సచివాలయములో డిజిటల్ అసిస్టెంట్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని జేసీ తెలిపారు. ఈ సందర్భంగా పట్టాదారు పాస్ పుస్తకంలలోగల క్యూఆర్ కోడ్ లను వివరిస్తూ వాటిని స్కాన్ చేసినట్లయితే పట్టాదారు వివరములు, భూమి వివరాలు విస్తీర్ణం, స్కెచ్ మరియు రూట్ మ్యాప్, శాటిలైట్ ఇమేజి కూడా చూసుకొనవచ్చునని ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట తహశీల్దారు కొవ్వూరి చంద్రశేఖర రెడ్డి, ఇతర రెవెన్యూ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతి యువకులకు ఉద్యోగ కల్పన

**– ఎమ్మెల్యే మద్దిపాటి**



**గోపాలపురం,మేజర్‌న్యూస్:** గోపాలపురం మండలంలో ఎంపీడీవో కార్యాలయం నందు శనివారం వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ఉద్యోగ కల్పన రూపొందించేలా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ప్రకటించారు. ఏడాదిలో సుమారు 1000 ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు చేపడుతు న్నామని బహిరంగంగా ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజ్, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు కొర్లపాడు రాము, గ్రామ కమిటీ అధ్యక్షుడు భూ రెడ్డి వాసు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహంపై గౌరవం ఉంది.. స్థలంపైనే నా అభ్యంతరం

**– మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి**



**రావులపాలెం,మేజర్‌న్యూస్:**రాజకీయ లబ్ధి కోసం మహనీయుల పేర్లను వాడుకోవద్దని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి హిత వు పలికారు. రావులపాలెం ఎంకేఆర్ జంక్షన్‌లో శ్రీకృష్ణ దేవరాయలవిగ్రహఏర్పాటు వ్యవహారంపైశనివారం క్లారిటీ ఇచ్చారు.

**చిత్రపటానికి అవమానం జరగలేదు :** శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని అవమానించానన్న కూటమి నేతల ప్రచారంలో నిజం లేదని, అది నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని సవాల్ విసిరారు.

**ప్రజా రక్షణే ముఖ్యం :** ఎంకేఆర్ జంక్షన్ ప్రమాదాలకు నిలయమని, అక్కడ విగ్రహం పెడితే ట్రాఫిక్ సమస్యలు పెరుగుతాయని మాత్రమే తాను అడ్డుకున్నానని తెలిపారు. గతంలోనూ ఇదే కారణంతో పలు విగ్రహాల ఏర్పాటును తిరస్కరించినట్లు గుర్తుచేశారు.

**అర్ధరాత్రి ప్రతిష్ఠ ఎందుకు? :** సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా, అర్ధరాత్రి పూట రహస్యంగా విగ్రహాన్ని ఎందుకు ప్రతిష్టించాల్సి వచ్చిందని ప్రశ్నించారు.

**నా సహకారం ఉంటుంది :** ప్రజలకు ఇబ్బంది లేని చోట విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే, తన వంతు పూర్తి సహకారం అందిస్తానని జగ్గిరెడ్డి స్పష్టం చేశారు.

## సంక్రాంతి పురస్కరించుకుని శ్రీ మరిడమ్మ అమ్మవారి గరగల ఊరేగింపు



**పెద్దాపురం, మేజర్ న్యూస్:** సంక్రాంతి సం దర్భంగా పండుగను పురస్కరించుకుని పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం అమ్మవారి గరగలు శనివారం ఉదయం 9.40 ని.లకు దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు, ఆసాదుల పర్యవేక్షణలో అమ్మవారి గరగలు తీసి పెద్దాపురం పట్టణంలో ఊరేగింపు జరిగింది. ఈ కార్య క్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయరామచంద్ర ప్రసాద్(నాని),రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకట రమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందూ సమ్మేళనం





**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని శనివారం క్రికెట్ గ్రౌండ్ నందు ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ చేస్తున్న నిరంతర కృషి నిగ్రామ గ్రామాన తెలిసేలా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా చింతూరులో హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ప్రథమంగా శ్రీభాస్కర విద్యనికేతన్ స్కూల్ విద్యార్థులచే భగవద్గీత స్లోకాలు ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న చిన్మయి మిషన్ ఏలూరుకు చెందిన పూర్వజానంద సరస్వతి సనాతన ధర్మాన్ని ఉద్దేశించి మాట్లాడారు. సనాతన ధర్మం అంటే మానవ మనుగడకు పునాది వేసిన ధర్మమని ఆనాటి నుంచి ఈనాటి వరకు మానవులు ఎలా మెలగాలో ఎలా అభివృద్ధి చెందాలో నేర్పిందని తెలిపారు. ఆంగ్లేయులు భారత ప్రజల బలాలను తగ్గించేందుకు, హిందూ ధర్మాన్ని అణచివేసేందుకు, వారి అలవాట్లను భారత ప్రజలపై రుద్ది భారతదేశ ప్రజలను శక్తిహీనులుగా మార్చే ప్రయత్నం చేశారని అన్నారు. హైందవ చైతన్యమే భారత సంక్షేమం భారత సంక్షేమమే లోక కళ్యాణం అని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుల్లో అభివృద్ధి చెందేందుకు, జ్ఞాపకశక్తి పెంచుకునేందుకు ప్రస్తుత విద్యార్థులు చేస్తున్న తప్పులను మార్చుకునేందుకు తగిన సూచనలు చేశారు. రాత్రి 8 గంటలకల్లా నిద్రించి తెల్లవారుజామున 4 లేదా 5 గంటలకల్లా నిద్ర లేచి విద్యనభసించడం వల్ల ఉత్తమ ఫలితాలను సాధిస్తారని చెప్పారు. సనాతన ధర్మనుద్దేశికి పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం చింతూరు బిసి కాలనికి చెందిన హరే శ్రీనివాస కోలాట కళా బృందం కోలాట కళా ప్రదర్శన చేశారు. అనంతరం గిరిజన మహిళలు తమ సంప్రదాయ రేలా రె రేలా నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా సహ కార్యవాహ్ గడ్డం రాంబాబు, కుంట చైతన్య స్కూల్ కరస్పాండెంట్ బొమారెడ్డి రమణి, కుంట గోపాల్ టీచర్, చింతూరు సంఘ్ అధ్యక్షులు డా. పి.బి.జి.గంగాధర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మహిళల కోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి భాయ్ పూలే అని శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు అన్నారు. భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి జయంతి వేడుకలను శనివారం పాఠశాల ఆవరణంలో నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధి కోసం, మహిళల హక్కుల కోసం పోరాటం చేశారని దాని ఫలితంగానే నేడు మహిళలు సాధికారతను సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుమ్మల శ్వేత, కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి, స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ తోట నాగలక్ష్మి, ఇంచార్జ్ కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, ఉపాధ్యాయిని గౌరీ, జ్యోతి, శిరీష, వినిత, అర్పిత, బాలిన అరుణ దేవి, అర్పిత, అడపా ఆనంద్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టీయుకెలో ఘనంగా సావిత్రీబాయి పూలే 195వ జయంతి వేడుకలు



కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం భారత ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయిని క్రాంతి జ్యోతి సావిత్రీబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్‌టి) వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొ.సి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ. పి.సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొ. ఆర్.శ్రీనివాస రావు, యుసిఇకె ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్‌రావు లు విచ్చేసి సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ. సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలని కొనియాడారు. విద్య అనేది కొద్దిమందికే పరిమితమై ఉన్న కాలంలోనే బాలికలు, అణగారిన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించి సమాజంలో చైతన్యం తీసుకువచ్చిన దూరదృష్టి ఆమెదని తెలిపారు. సావిత్రిబాయి పూలే జీవితం విద్యతో పాటు ధైర్యం, నైతిక విలువలు, సామాజిక బాధ్యత కలిసినప్పుడే నిజమైన పరివర్తన సాధ్యమవుతుందనే విషయానికి నిదర్శనమని పేర్కొన్నారు. నేటి విద్యార్థులు ఆమె చూపిన మార్గాన్ని అనుసరించి జ్ఞానంతో పాటు మానవీయత, సమానత్వ భావనలను అలవరుచుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయాలు కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా, సామాజిక మార్పుకు నాయకులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి అని అన్నారు. రెక్టార్ ప్రొ. పి.సుబ్బారావు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారత సమాజంలో విద్య ద్వారా విప్లవాత్మక మార్పును తీసుకొచ్చిన మహనీయురాలని పేర్కొన్నారు. మహిళలు, అణగారిన వర్గాలకు విద్య అందించాలనే ఆమె సంకల్పం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. విద్య అనేది వ్యక్తిగత అభివ ృద్ధితో పాటు సమాజాన్ని సంస్కరించే శక్తిగా ఉండాలని సావిత్రిబాయి పూలే గారి జీవితం బోధిస్తుందని తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొ. ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు వెలుగునిచ్చిన మహనీయురాలని కొనియాడారు. సమాజంలో ఎన్నో ప్రతిబంధకాలు ఎదురైనా విద్యనే ఆయుధంగా చేసుకొని సామాజిక మార్పుకు దారితీసిన ఆమె జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శమని పేర్కొన్నారు. నేటి విద్యార్థులు సావిత్రిబాయి పూలే గారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని జ్ఞానం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో కూడిన వ్యక్తిత్వాన్ని పెంపొంది ంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నీలకంఠేశ్వర స్వామి కళ్యాణం



**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** కాశీ విశ్వనాథుడే తరలివచ్చారా అనేంతలా కాకినాడ జిల్లా పిఠాపురం మండలం పి.దొంతమూరులో కొలువైన నీలకంఠేశ్వరస్వామి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. కాశీ నుండి వచ్చిన వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ అత్యంత వైభవోపేతంగా కళ్యాణాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన కుంటముక్కల అబ్బు, ఆయన కుమారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు పి.దొంతమూరు పరిసర వాసులు పాల్గొన్నారు. ఉదయం నుండి ఏకధాటిగా అభిషేకార్చనలు జరిగాయి. నీలకంఠేశ్వరుడికి సుగంధ ద్రవ్యాలను కలిపి తైలాభిషేకాలు చేశారు. లక్ష్మీ గణపతి హోమంతో మొదలైన పూజలు, తులసీ పూజ, లక్ష పత్రి, జ్యోతిర్లింగార్చన, రుద్రహోమం అనంతరం రాజరాజేశ్వరి సమేత నీలకంఠేశ్వరస్వామికి దివ్యకళ్యాణం నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకూ నిరవిధికంగా వేద మంత్రాలతో గ్రామం మార్మోగింది. కాశీ పండితుల వేద మంత్రోచ్ఛరణలతో గ్రామం పులకించిందని, నిర్వాహకులు కుంటముక్కల అబ్బు, కిరణ్ సోదరులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇది తమ చిర కాల కోరిక అని, శివుని ఆశీస్సుల కోసం జరిపే మహోత్తర వేడుకకు భక్తులంతా హాజరై ఆతిథ్యం స్వీకరించడం తమ పూర్వజన్మ సుకృతమన్నారు. గ్రామం సుభిక్షింగా ఉండాలని, ఈ పురాతన ఆలయంలో చేపట్టిన పూజకు గ్రామ పెద్దల సహకారం ఉండటం తమకెంతో మనోధైర్యాన్ని ఇచ్చిందన్నారు. శివుడికి జరిపిన కార్యంతో మరింత శక్తి వచ్చినట్లైందన్నారు. శివుని దయతో మరిన్ని విజయాల వైపు పయనిస్తామని ఈసందర్భంగా నిర్వాహకులు కుంటముక్కల కిరణ్ చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువత అందించిన సహకారంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్ వద్దు బ్రో ప్లకార్డులు ప్రదర్శన



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** డ్రగ్స్ వద్దు బ్రో, సైబర్ మోసాగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు, ఓ యువతి లవ్ ట్రాప్‌లో పడి మోసపోవద్దు అనే ప్లకార్డులతో పోలీసులు ప్రదర్శన చేపట్టారు. శనివారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రయాణికులకు అవగాహన కలిగిస్తూ సిఐ వైఅర్‌కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రదర్శన చేసి, వాటిని కాంప్లెక్స్ ఆవరణంలో గోడలకు, బస్సులకు అతికించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవస్వామి నిత్యాన్నదాన పథకానికి విరాళాలు




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్యాన్నదాన పథకానికి శనివారం హైదరాబాద్‌కు చెందిన శేఖర్ రెడ్డి, ప్రవీణ దంపతులు రూ.10,116లు; సనత్ కుమార్, దీప్తి దంపతులు రూ.10,116లు విరాళంగా అందించారు. డి.వి.శ్రీనివాస రామకుమార్ స్వామివారిని దర్శించుకొని శ్రీ స్వామివారి దేవస్థానంనందు ప్రతీనెలా జరుగు శ్రవణా నక్షత్ర మాసకళ్యాణమునకు ఒక సంవత్సరంనకు రూ.7,500లు ఇచ్చారు. వీరందరికీ ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. వీరికి ఈవో భాగవతుల వెంకటరమమూర్తి స్వామివారి చిత్రపటాలను అందించారు.

# తూర్పు గోదావరి జిల్లా పరిపాలనలో మార్పు ముస్సోరీ శిక్షణకు కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : తూర్పు గోదావరి జిల్లా పాలనా యంత్రాంగంలో కీలక మార్పు చోటుచేసుకుంది. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఉన్నత స్థాయి వృత్తిపరమైన శిక్షణ కోసం ఎంపికయ్యారు. కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక 24వ మిడ్ కెరీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో పాల్గొనేందుకు ఆమె సిద్ధమయ్యారు.

**శిక్షణ ప్రాముఖ్యత –**
దేశంలో సివిల్ సర్వీస్ అధికారులకు ఇచ్చే అత్యున్నత స్థాయి శిక్షణల్లో ఇదిఒకటి. ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలో ఉన్నలాల్ బహదూర్ శాస్త్రినేషనల్అకాడమీ ఆఫ్అడ్మినిస్ట్రేషన్‌వేదికగాఈశిక్షణ జరగనుంది.

**వ్యవధి:** జనవరి 5 నుండి జనవరి 30, 2026 వరకు క్షేత్రస్థాయిలో పాలనా సామర్థ్యాన్ని పెంచడం, నూతన టెక్నాలజీ వినియోగం మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో ఆధునిక పద్ధతులపై ఈ శిక్షణ సాగనుంది.

**–సారథ్యం మార్పు జాయింట్ కలెక్టర్‌కు బాధ్యతలు**
కలెక్టర్ శిక్షణకు వెళ్తున్న నేపథ్యంలో, జిల్లా పాలనలో ఎటువంటి జాప్యం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ ఏర్పాట్లు చేసింది. జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్‌కు కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. "ప్రభుత్వ ఆదేశాల మేరకు శిక్షణకు హాజ రవుతున్నాను. ఈ సమయంలో జిల్లాలో అభివృద్ధి పనులు, ప్రజా ఫిర్యా దుల పరిష్కారం మరియు రోజువారీ పాలన నిరంతరాయంగా కొనసాగు తాయి. జాయింట్ కలెక్టర్ పర్యవేక్షిస్తారని జిల్లా కలెక్టర్ కీర్తిచేకూరి తెలిపారు.

**కీలక అంశాలు:**
**పరిపాలనకొనసాగింపు** :సంక్షేమ పథకాల అమలు, శాంతిభద్రతల పర్యవేక్షణలోఅంతరాయంకలగకుండా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చింది.
**ప్రజా సమస్యలు:** కలెక్టరేట్‌లో జరిగే గ్రీవెన్స్ డే (స్పందన) వంటి కార్యక్రమాలను జాయింట్ కలెక్టర్ పర్యవేక్షించనున్నారు.
**శిక్షణ ముగిసిన అనంతరం** : జనవరి చివరి వారం తర్వాత కీర్తి చేకూరి తిరిగి విధుల్లో చేరుతారు.

# ఖచ్చితమైన లెక్కలు.. కదిలిన ప్రభుత్వం

- మద్యం మాఫియా తోక ముడిచింది... ఎమ్మార్పీ దారికి వచ్చింది
- ఎక్సైజ్ 'మామూళ్ల' సామ్రాజ్యంపై 'సూర్య' సర్జికల్ స్ట్రైక్!
- సూర్య సంచలన కథనంపై సర్వత్ర అభినందనలు వెల్లువ





సూర్య
కొత్తపేటలో 'కాత్యాయని' దేవి అవినీతి విశ్వరూపం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** అవినీతి తిమింగలాల గుట్టు రట్టయింది. 'సూర్య' దినపత్రికలో శనివారం ప్రచురితమైన పరిశోధనాత్మక కథనం కొత్తపేట ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని అక్రమ అరాచకాలను బుగ్గిపాలుచేసింది. ఎక్సైజ్ సీఐ కనుసన్నల్లో సాగుతున్న నెలవారీ మామూళ్ల లెక్కలు, మద్యం మాఫియాతో కుమ్మక్కైన తీరును, ఎమ్మార్పీకి నిర్భయంగా మద్యం అమ్మకాలు సాగించడం, వందల్లో బెల్ట్ షాపుల నిర్వహణ, నాన్ డ్యూటీ పెయిడ్ మద్యంతో కోట్ల వ్యాపార సామ్రాజ్యం , నెలనెలా మామూళ్ల దందా ,ఎమ్మార్పీ మీన్స్ విక్రియాలపై వీడియోలు, ఫోటోల సాక్ష్యాధారాలతో బయటపెట్టడంతో రాష్ట్ర స్థాయి ఎక్సైజ్ యంత్రాంగం ఉలిక్కిపడింది.

**రంగంలోకి స్పెషల్ టీమ్స్.. నిఘా నీడలో కొత్తపేట..**
**ఎక్సైజ్ పరిధిలో మద్యం షాపులు**
జాతీయ సంచలన తెలుగు దినపత్రిక సూర్యలో కథనం వెలువడిన వెంటనే ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. కేవలం స్థానిక పోలీసులపైనే కాకుండా, రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్, కమిషనర్ స్పెషల్ టీమ్స్ మరియు ఇంటెలిజెన్స్ విభాగం రంగంలోకి దిగాయి. కొత్తపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రావులపాలెం, ఆత్రేయపురం మండలాల్లో అణువణువూ గాలింపు చేపట్టారని తెలుస్తోంది.

**– బెల్ట్ షాపులు మాయం :** నిన్నటి వరకు యథేచ్ఛగా వెలిగిన బెల్ట్ షాపులు కథనం దెబ్బకు తెల్లవారుజాము నుంచేబోర్డులు తిప్పేశాయి.

– ఎమ్మార్పీ అమలు : సిండికేట్ల ధాటికి అధిక ధరలకు మద్యం అమ్మిన దుకాణాల్లో ఇప్పుడు కచ్చితమైన ఎంఆర్‌పి ధరలకే విక్రయాలు జరుగుతున్నాయి.

**– దాగుడుమూతలు : నాన్ డ్యూటీ పెయిడ్ (ఎన్‌డిపి) మద్యం నిల్వలను మాఫియా రహస్య ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం.**

సీఐ పాత్రపై సమగ్ర విచారణే లక్ష్యం! వ్యవస్థను ప్రక్షాళన చేయాలంటే కేవలం దాడులు సరిపోవని, ఈ అవినీతికి మూలకారకుడైన స్థానిక ఎక్సైజ్ సీఐపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు, ముఖ్యంగా మందుబాబులు డిమాండ్ చేస్తున్నారు. నెలవారీ మామూళ్లలో వాటా తీసుకుంటూ, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న అధికారులను సర్వీస్ నుండి తొలగించినప్పుడే వ్యవస్థ గాడిలో పడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ప్రజల డిమాండ్ : "పత్రికా కథనంతో తాత్కాలికంగా అక్రమాలు ఆగాయి. కానీ, విచారణ పేరుతో కంటితుడుపు చర్యలు చేపట్టి అవినీతి అధికారులను కాపాడకూడదు. బాధ్యులైన అధికారులను ఇంటికి పంపాల్సిందే!"

ముగింపు : ప్రజా పక్షాన 'సూర్య' చేసిన ఈ పోరాటం రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశమైంది. అక్రమ మద్యం మాఫియా తోక ముడిచినప్పటికీ, పూర్తిస్థాయిలో విచారణ జరిపి దోషులను శిక్షించే వరకు ఈ పోరాటం ఆగదు. ఉన్నతాధికారులు ఈ వ్యవహారాన్ని ఎంతవరకు తార్కిక ముగింపుకు తీసుకెళ్తారో వేచి చూడాలి.

# వైభవంగా ధనుర్మాస నృత్యారాధన



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఆలయ నృత్య సంప్రదాయాన్ని పునఃసృష్టి చేసి రాజమహేంద్రికి అంతర్జాతీయ కీర్తినందించిన నర్తనయోగి డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ ఈవీటి 43 వ ధనుర్మాస నృత్యారాధనం ధవళేశ్వరం లోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామి సన్నిధిలో వైష్ణవాగమ సంప్రదాయ పద్ధతిలో పుష్పాంజలి సమర్పించి చూర్ణికలు పఠించి నృత్యార్చన చేశారు. పదిమంది నృత్యకళాకారిణులు దశావతార స్వరూపాలై స్వామి వారిని అర్చించడం విశేషం. తరువాత ఆలయ ఆవరణలోని వేదికపై వైష్ణవాగమ రీతిలో పుష్పాంజలి, కుంభహారతి పట్టి చూర్ణికలు పఠించి ఆగమనర్తనంతో ప్రారంభించారు. వినాయక స్తుతి లాస్యశ్రీ, రిషిక, నందన్ హరిణిక, శాన్విక, చంద్రకళ ముచ్చటగా నర్తించగా, శ్రీశైల శబ్దం, నందిత, నందన్, హరిణిక, శాన్విక, నిషిత నర్తించారు. అనంతరం అన్నమాచార్య కీర్తనలు, స్వరజతి, భావకవిత తదితర అంశాలు రసరమ్యంగా నర్తించారు.సప్పా దుర్గా ప్రసాద్ రచించి,నృత్య సంగీతం సమకూర్చిన త్రిపుర సంహార శబ్దం చంద్రకళ, పర్తితల అభినయం అనన్యసాధ్యమై నిలిచింది. చివరగా శ్రీనివాస వైభవం నర్తనం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి ప్రాచీన ఆలయ ఆగమ నృత్య వైభవాన్ని కళ్ళముందుంచింది. నర్తించిన పదిమంది చిన్నారులను రాష్ట్ర చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ మత్స్యేటి శివ ప్రసాద్, ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ యర్రమోతు ధర్మరాజు, ఆలయ చైర్మన్ నీలి కోటేశ్వరరావు, పందూరి అప్పారావు అభినందించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందచేశారు. నర్తన ఋషి డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్‌ను సన్మానించి ప్రశంసించారు. నృత్య కళాకారిణులకు తెలుగు దేశం రాష్ట్ర వైద్య విభాగం నాయకులు డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ ధృవపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ లోక్ సభ సభ్యులు జి. వి. హర్షకుమార్ పాల్గొన్నారు.

## మందేశ్వరస్వామికి భక్తుల తైలాభిషేకాలు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాత:కాల అర్చన నిర్వహించి, అనంతరం భక్తులచే తైలాభిషేకాలు, సర్వ దర్శనములు జరిపించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇంఛార్జి ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. వివిధ సేవల ద్వారా స్వామి వారికి రూ.3,91,167 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలియజేశారు.

## భవితలో బ్రెయిలీ దినోత్సవ కార్యక్రమం

– పాల్గొన్న ఎంఈఓ చౌదరి



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం మహాత్మా గాంధీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ నందు ఉన్న భవిత కేంద్రంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం జనవరి 4వ తేదిన పురస్కరించుకుని (ఆదివారం సెలవు కావున) 3వ తేదిన లూయిస్ బ్రెయిలీ దినోత్సవం భవిత విద్యార్థులతో పాటు చంద్రమాంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న అంధ విద్యార్థులు కలిసి వరల్డ్ బ్రెయిలీ డే భవిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బత్తిన ఆనందరావు, చంద్రమాంపల్లి టీచర్ ఎం.గంగాభవానిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖాధికారి–2 వి.ఆర్.కె. చౌదరి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్ర తూర్పు కాపు డైరెక్టర్ గెద్దం పెదకాపు, జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల చేత కేక్ కటింగ్ చేయించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

## అక్రమంగా తరలిస్తున్న రూ.70000 విలువైన మారుజాతి కలప స్వాధీనం

– వ్యాన్ సీజ్, నలుగురు వ్యక్తులపై కేసు నమోదు
– ఎఫ్ఆర్‌వో ఉషారాణి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని శరభవరం గ్రామ శివారు అక్రమంగా తరలిస్తున్న రూ 70000 విలువైన మారుజాతి కలపను స్వాధీనం చేసుకొని, వ్యాన్ సీజ్ చేసి నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి గుమ్మడి ఉషారాణి శనివారం మీడియాకు తెలిపారు. అడ్డతీగల మండలంకు చెందిన రమణబాబు, విష్ణు, లోవరాజు, రాంబాబు అనే నలుగురు వ్యక్తులు అదే మండలానికి చెందిన దాకోడు నుండి 40 బిల్లేడు దిమ్మలు ఐషర్ వ్యాన్లో సర్దిపట్టుం తరలించే ప్రయత్నంలో శరభవరం వద్ద తమ సిబ్బంది దాడి చేసి పట్టుకున్నట్లు రేంజ్ అధికారి ఉషారాణి తెలిపారు.

# గంజాయికి వ్యతిరేకంగా సైకిల్ ర్యాలీ




రంపచోడవరం, మేజర్ న్యూస్ : అభ్యుదయం ప్రోగ్రాంలో భాగంగా రంపచోడవరం సబ్ కలెక్టర్, డీఎస్పీ, ఎమ్మార్వో, సిఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజలతో రంపచోడవరం అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేసి సబ్ కలెక్టర్, డిఎస్పీ అవగాహన కల్పించడం జరిగింది. దీనిపై అవగాహన సదస్సు తరువాత అంబేద్కర్ సెంటర్ నుంచి పీఎంఆర్సి వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. గంజాయి కు వ్యతిరేకం గా విద్యార్థులతో సైకిల్ ర్యాలీ జరిగింది. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చిన్న వయస్సులోనే డ్రగ్స్‌పై అవగాహన కల్పిచేలా పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని రంపచోడవరం సబ్ కలెక్టర్ సాహిత్ అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో అభ్యుదయం అనే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీను ప్రారంభించిన ఆయన డిఎస్పీతో కలిసి పాఠశాల విద్యార్థులతో సైకిల్ తొక్కుతూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ యువతకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ లో ఎక్కడ గంజాయి లేకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టిందని, కొన్ని చోట్ల జరుగుతున్న రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టి అడ్డుకట్ట వేస్తుందని, చిన్న వయసులో వీటిపై అవగాహన కల్పిచేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని కొనియాడారు. రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో యువతకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం తహసీల్దార్ బాలాజీ, సీఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ వెంకట్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ సంక్రాంతి శానిటేషన్ పనుల పరిశీలించిన

## - ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ కె.వి.సూర్య నారాయణ సూచించారు. శనివారం పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ, డిప్యూటీ ఎంపిడిఓ జి.శేఖరరెడ్డితో కలసి మండలంలోని వడ్లమూరు గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయన పర్యటిస్తూ డ్రైన్లలో ఎప్పటికప్పుడు పూడిక తీయించి, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటింటికి వెళ్ళి తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరణ నిర్వహించి, ఎస్‌డబ్లుపి కేంద్రాలకు తరలించాలన్నారు. గ్రామం పరిశుభ్రంగా ఉండాలని, చెత్త, చెదారం వీధులలో వేయకుండా పంచాయతి కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్‌డబ్లుపి కేంద్రాన్ని



పరిశీలించారు. అనంతరం పంచాయతీలో ఐవిఆర్ఎస్ కాల్స్, సర్వేలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# చిర్ల జగ్గిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి



**- శ్రీ కృష్ణ దేవరాయ సంఘం పిర్యాదు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని శనివారం శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు. గత నెల 31న రావులపాలెం గ్రామంలో వెధిరేశ్వరం రోడ్‌లో శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని నేలపై విసిరేసి వారి అభిమానులను తీవ్రంగా అవమానించడమే కాకుండా కులాల మధ్య ఘర్షణలు పెంచే విధంగా ప్రయత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని కింద పడేసి అవమానించడమే కాకుండా అంబేద్కర్ చిత్రపటంతో అక్కడికి చేరుకొని దళితుల మధ్య వైషమ్యాలు సృష్టించి నియోజకవర్గంలో అశాంతి వాతావరణం నెలకొల్పడానికి ఎందుకు ప్రయత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయల అభిమానులకు తీవ్రమైన మనస్తాపం కలిగించిన జగ్గిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆత్రేయపురం మండల కాపు సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ దక్షిణ భారతదేశాన్ని ఏకచక్రాధిపత్యంగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటాన్ని కిందపడేసి చిర్ల జగ్గిరెడ్డి తీవ్రంగా అవమానించారని అన్నారు. నియోజకవర్గంలో అంబేద్కర్ చిత్రపటాన్ని పేపర్ ప్లేట్లపై వేసి అవమానించడమే కాకుండా ఆ సంఘటనను నిలదీసిన దళితులను అన్యాయంగా కేసుల్లో ఇరికించిన చరిత్ర చిర్ల జగ్గిరెడ్డిది అని ఆరోపించారు. కులాల మధ్య వైషమ్యాలు సృష్టించి రాజకీయ పబ్బం గడపడం జగ్గిరెడ్డికి వెన్నతో పెట్టిన విద్యని విమర్శించారు. నియోజవర్గంలో దళిత సోదరులు, కాపు సోదరులు సోదర భావంతో వున్నంతకాలం జగ్గిరెడ్డి కుయుక్తులు సఫలం కావని అన్నారు. శ్రీ కృష్ణదేవరాయలు చిత్రపటాన్ని అవమానించిన చిర్ల జగ్గిరెడ్డిని అరెస్టు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా వున్న శ్రీకృష్ణదేవరాయల అభిమానులకు చిర్ల జగ్గిరెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ మేరకు ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.రాముకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మద్దూరి సుబ్బారావు, కాయల జగన్నాథం, మెర్ల రాము, తోట రజిని, పెండెం వెంకన్న, ఏపుగంటి సుబ్బారావు, బోడపాటి సుబ్బారాయుడు, పంచదార నాగరాజు, ఏరుబండు రాజు, యాతం నరసింహమూర్తి, శ్రీ కృష్ణదేవరాయ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామి ని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించు కోవడం జరిగింది. ఈ సం దర్భంగా కార్యనిర్వాహ ధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శ నం టికెట్ల ద్వారా రూ. 1,00,620/-, అన్నదాన విరాళాల ద్వారా రూ. 63,611/-లు, కేశఖండన ద్వారా రూ. 1,720/-, తులాభారం ద్వారా రూ. 350/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ. 12,630/- మొత్తం రూ. 1,78, 931/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోరా ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య కృష్ణమూర్తి, ధర్మకర్తలు, వేదపండితులు పెద్దింటి నారాయణా చార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, గ్రామస్థులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ సెస్ చెల్లించాలని వినతి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిధిలోని వివిధ పంచాయతీ కార్యదర్శుల సమావేశం శనివారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం గ్రంధాలయాధికారి పాలంకి నాగరాజు, మండల పరిషత్ కార్యాలయ ఏఓ సత్యనారాయణమూర్తికి గ్రంధాలయ సెస్ పంచాయతీల నుంచి త్వరితగతిన చెల్లించే విధానంపై చెల్లించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్.డబ్ల్యు.ఎస్. డిప్యూటి ఎంపిడిఓ శ్రీహరి, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్రతో కొత్త పాస్‌పుస్తకాలు

**- ఆర్డీఓ శ్రీరమణి**




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు పెద్దాపురం డివిజన్‌లో రీసర్వే పూర్తయిన గ్రామాలలో రైతులకు రాజముద్రతో కొత్త పాస్‌పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. శనివారం పెద్దాపురం మండలం, చదలాడ, తిరుపతి గ్రామాలలో పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్డీఓ కె.శ్రీరమణి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీకి చర్యలు చేపట్టిందని, ప్రతీ గ్రామంలో ఈ నెల 2 నుండి 9వ తేది వరకు గ్రామ సచివాలయాల వారీగా వీటిని రైతులకు అందజేయడం జరుగుతుందని, వీటి పంపిణీకి గ్రామాల వారీగా షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వీఆర్వో వెంకటేశ్వరరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణంలో అందరూ పాత్రులే

– ప్రిన్సిపాల్ సునీత

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత




సెల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా.డి.సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్యని, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణిని . నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసారన్నారు. ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి ఆనాటి సమాజపు కట్టుబాట్లను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించి, 1848 మే 12 న దేశంలో బహుజనులకు మెట్టమెదటి పాఠశాల ప్రారంభించారన్నారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి, ఉచిత విద్యనందించారని, 1848 లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మెదటి మహిళా ఉపాధ్యాయురాలు ఆమె దళితుల, స్త్రీల విద్యావ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 ఏళ్ళు మాత్రమే నన్నారు. వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారని అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొబ్బద్దారని,

అయినా పట్టువదలక పోరాటం చేశారని తెలియజేశారు. ఆమె స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో ఉండాలని అసమానతలు లేని సమాజ నిర్మాణంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు. భీమునిపట్నం డిగ్రీ కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు డి.మాధురి సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలు ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకు లు వి.రామారావు, వీరభద్ర రావు, ఎస్కే మదీనా, శ్రీ లక్ష్మి, మేరి రొసిలిన పుష్పా, సతీశ్ పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కోజెంట్ ఈ-సర్వీసెస్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగాలు సాధించిన ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల విద్యార్థులు ప్రముఖ కోజెంట్ ఈ-సర్వీసెస్ సంస్థ చే నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో చక్కని ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలియ జేశారు. విద్య, క్రమశిక్షణ, నాణ్యమైన శిక్షణకు చిరునామాగా నిలుస్తున్న ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నాయి. ప్రముఖ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు కన్సల్టింగ్ సంస్థ కోజెంట్ ఈ-సర్వీసెస్ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఆదిత్య విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించారని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు వెల్లడించారు.ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో బి.ఎస్.సి,బి.కామ్ చదువుచున్న 132 మంది విద్యార్థులు ఎంపిక కావడం సంస్థ యొక్క అకడమిక్ ప్రమాణాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో టెక్నికల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఆదిత్య కళాశాలలు అందిస్తున్న శిక్షణ ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. డిగ్రీ సిలబస్‌తో పాటు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్, కంపెనీ బేస్డ్ ట్రైనింగ్, రెగ్యులర్ మాక్ ఇంటర్వ్యూలు, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ అందించడం వల్ల పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించగలుగుతున్నారని డాక్టర్ నాయుడు అన్నారు. విద్యార్థులను ఉద్యోగావకాశాలకు సిద్ధం చేయడమే లక్ష్యంగా కళాశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కోజెంట్ ఈ-సర్వీసెస్ సంస్థ హెచ్.ఆర్. ప్రతినిధి తిరుమురగన్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతనం ప్యాకేజీతో పాటు సంస్థలో వేగంగా ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వి.ఎస్.ఎన్.కుమార్, ప్లేస్‌మెంట్ కో–ఆర్డినేటర్లు ఎల్. దివాకర రావు, కిషోర్ కుమార్, కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎంపికైన విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్ కెరీర్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.

# కిలో రూ.20 లకే నాణ్యమైన గోధుమ పిండి పంపిణీ ప్రారంభం

కాకినాడ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరటనిస్తూ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. బహిరంగ మార్కెట్లో ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరల నుండి సామాన్యుడికి ఉపశమనం కలిగించేలా, ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా రాయితీపై గోధుమ పిండి పంపిణీని పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ యెనిమిరెడ్డి మాలకొండయ్య శనివారం అధికారికంగా ప్రారంభించారు. స్థానిక డైరీఫామ్ సెంటర్‌లోని 96వ నంబర్ రేషన్ షాపులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా లబ్ధిదారులకు గోధుమ పిండి ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు

ధర : బహిరంగ మార్కెట్లో కిలో గోధుమ పిండి రూ.50 నుండి రూ.60 వరకు ఉండగా, ప్రభుత్వం కేవలం రూ.20లకే అందిస్తోంది.

లక్ష్యం : నిరుపేదలకు పౌష్టికాహారాన్ని తక్కువ ధరకే చేరవేయడం.

అమలు : ఈ నెల నుండి జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ చౌక ధరల దుకాణాల్లో ఈ పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతుంది."ప్రభుత్వం



అందిస్తున్న ఈ సదావకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలి. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నేరుగా లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నాం" అని డైరెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గాదె శివరామకృష్ణ, చంద్రశేఖర్, గంగాధర్, శేఖర్ మరియు పౌర సరఫరాల శాఖ అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తక్కువ ధరకే గోధుమ పిండి లభించడం పట్ల స్థానిక మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రెండవ రోజు ఇ - గవర్నెన్స్‌పై శిక్షణా కార్యక్రమం

– పాల్గొన్న డిడిఓ ఎం.శ్యామల



పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ : ఎ.పి.ఎస్.ఐ.ఆర్.డి. వారి ఆధ్వర్యంలో డి.పి.ఆర్.సి. సూచనల మేరకు పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న డివిజన్ స్థాయి శిక్షణా తరగతులు ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం డిడిఓ ఎం.శ్యామల పాల్గొని మాట్లాడుతూ ఇ-గవర్నెన్స్‌పై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ గ్రేడ్ 1, 2, 5 వరకు ఇ-గవర్నెన్స్, పి.ఎఫ్.ఎం.ఎస్., ఇ-ఆఫీస్, పి.జె.ఆర్.ఎస్.లపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఒటిలు యు.భార్గవ్, సురేష్, జ్యోతి, కె.వెంకటేష్‌లు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి, (పి.ఆర్.)లు, డిప్యూటి ఎంపిడిఓలు (జి.ఎస్.డబ్ల్యు.ఎస్), ఏఓలు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. రెండవ రోజు ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి, కోటనందూరు, తుని, తొండంగి, మండలాలకు చెందిన సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జాన్‌బాబు కుటుంబానికి అండగా ఉంటాం



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఇటీవల ఆకస్మిక మృతి చెందిన న్యాయవాది బాధ జాన్‌బాబు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ సభ్యులన్నారు. ఏలేశ్వరంలోని జానుబాబు నివాసంలో న్యాయవాదులు కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు మాట్లాడుతూ అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా జాను బాబు కుటుంబానికి రావలసిన నిధులను వెంటనే మంజూరు చేయిస్తామని, కుమార్తె చదువుకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య, బుగతా శివ, న్యాయవాదులు అవసరాల దేవి, బి.మధుబాబు, పలివేల నాగేంద్ర రాజు, ఏ.మల్లేశ్వరరావు, బి.అశోక్, జి.కిషోర్, ప్రసాద్, న్యాయవాద గుమస్తాలు ఉన్నారు.

## సెస్ బకాయిలు చెల్లించండి

– గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాలంకి నాగరాజు



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాలంకి నాగరాజు శనివారం ఏలేశ్వరం నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ ని కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించ వలసిన సెస్ బకాయిలు చెల్లించ వలసినదిగా కోరారు. సుమారు 50,00000/– వరకు బకాయిలు ఉన్నాయని వివరించారు. బాకాయలలో కనీసం 2500000/– చెల్లించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు. సిబ్బంది జీతాలకు ఇబ్బంది ఉన్నందున త్వరితగతిన సెస్ బకాయిలు చెల్లించవలసినదిగా వినతి పత్రం సమర్పించారు. దీనిపై కమీషనర్ సానుకూలంగా స్పందించి సిబ్బందితో చర్చించి సెస్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం గ్రంథపాలకుడు కవికొండల సత్యనారాయణ ఆయనతో ఉన్నారు.

# బాల్య వివాహాల నివారణపై అవగాహన



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బాల్యవివాహాలు చట్ట విరుద్ధం బాల్య వివాహ రహిత తూర్పుగోదావరి జిల్లాను సాధిద్దాం బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో శనివారం రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని బీసీ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌లో విద్యార్థులకు బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్. అనంత ప్రదీప్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండక ముందు వివాహం చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. బాల్యవివాహానికి సహకరించినా, ప్రయత్నించినా లేదా నిర్వహించినా సంబంధిత వ్యక్తులకు రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించబడతాయని వివరించారు. విద్యార్థులు బాల్యవివాహానికి గురయ్యే పరిస్థితి ఎదురైతే తప్పనిసరిగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యపై దృష్టి సారించి, వ్యక్తిగత భద్రతను కాపాడుకుంటూ మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.నినినిజిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ జి.క్రాంతిలాల్ మాట్లాడుతూ సమాజంలోని పరిస్థితులను అవగాహన చేసుకొని జాగ్రత్తగా జీవించాల్సిన అవసరం ఉందన్నారు. బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో) 2012పై వివరాలు తెలియజేశారు.

ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు లేదా బాలలపై వేధింపులు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ నంబర్లు 100 లేదా 112లకు సమాచారం అందించాలని తెలిపారు. కనీస వివాహ వయస్సు రాకముందు వివాహాలు చేయడం వల్ల మాతా శిశు మరణాలు పెరుగుతాయని హెచ్చరించారు. కౌన్సిలర్ సి.హెచ్. అభిషాలోమ్ మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండి, ఎలాంటి వేధింపులకు గురైనప్పటికీ వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్యవివాహ నిషేధ చట్టం 2006, పోక్సో చట్టం 2012లపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్, క్రాఫ్ట్ ఆర్గనైజేషన్ బి.రాజకుమార్, హాస్టల్ వార్డెన్ అబ్దుల్ షుకూర్, సంబంధిత అధికారులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి మడికి శ్రీరాములుకు ఘన సన్మానం

**అమలాపురం, మేజర్ న్యూస్ :** అమలాపురం మండలం నడిపూడిలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ భవన్లో ఎల్ఐసి లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన మడికి శ్రీరాములుకు శనివారం ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్, రాజమండ్రి డివిజన్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డి.వి.కిషోర్, అమలాపురం ఎల్.ఐ.సి బ్రాంచ్ మేనేజర్ కె.సుధాకర్ రెడ్డి, రావులపాలెం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఎమ్.యన్ స్వామి మడికి శ్రీరాములును ఘనంగా సన్మానించారు. 30 సంవత్సరాలు పాటు పనిచేసి పాలసీదారులకు ఎన్నో సేవలు అందించారని అలాగే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ అలాగే ఈ సమావేశంలో పాల్గొన్న అనేకమంది నాయకులు కొనియా డారు. ఈ కార్యక్రమంలో అమలాపురం, రాజోలు, రావులపాలెం బ్రాంచ్ సిబ్బంది మరియు నవుండ్రు సంజీవరావు, ఏఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీందర్,



రిటైర్డ్ ఎల్.ఐ.సి డివిజనల్ మేనేజర్ కె.పరదేశి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేసన్ నాయకులు తెన్నేటి రాజబాబు, లక్ష్మణరావు, కృపావరం, మడికి సత్యనారాయణ పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలు వదిలి మంచి భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలి



– ఎస్ఐ శివకుమార్

– యాంటీ డ్రగ్స్, యాంటీ గంజాపై అభ్యుదయ సైకిల్ ర్యాలీ

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** యువత మాదకద్రవ్యాలు వదిలి మంచి భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని రాజవొమ్మంగి ఎస్ఐ శివకుమార్ అన్నారు. శనివారం రాజవొమ్మంగిలో పోలీస్ సిబ్బంది, ప్రజలతో కలిసి అభ్యుదయ సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అభ్యుదయ సైకిల్ ర్యాలీముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని యాంటీ డ్రగ్స్ మరియు యాంటీ గంజా అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సైకిల్ ర్యాలీ స్థానిక వెంకటేశ్వర థియేటర్ నుండి అల్లూరి సెంటర్ వరకు స్థానిక సీఐ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ఎస్సై శివకుమార్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ అభ్యుదయ సైకిల్ ర్యాలీ యాంటీ గంజా పై అవేర్నెస్ ప్రోగ్రాం నవంబర్ 12న విశాఖ రేంజ్ డీఐజీ, హోమ్ మినిస్టర్ అనిత ప్రారంభించడం జరిగిందన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో క్లోజింగ్ శర్మని కార్యక్రమంలో భాగంగా విశాఖ రేంజ్‌కి చెంది అన్ని పోలీస్ స్టేషన్లు, సబ్ డివిజన్లో అభ్యుదయ సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే రాజవొమ్మంగి స్టేషన్ పరిధిలో స్థానిక పోలీసులు, యువతతో కలిసి అభ్యుదయ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు యాంటీడ్రగ్స్, యాంటీ గంజా పై అవగాహన పెంపొందించుకొని వాటి వల్ల వచ్చే అనర్థాలు, దుష్పరిణామాలు గ్రహించి వాటిపై చైతన్యవంతులు కావాలన్నారు. యువత పెడదోవ పెట్టకుండా పెద్దలు తల్లిదండ్రులు చూసుకోవాలని అలానే యువత దాని వల్ల వచ్చే అనర్థాలు గ్రహించి మాదక ద్రవ్యాలు వదిలి మంచి భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని ఎస్ఐ అన్నారు.

# భీమేశ్వర స్వామి జన్మ నక్షత్ర పూజలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పంచారామ క్షేత్రం సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం భీమేశ్వర స్వామి ఆరుద్ర జన్మ నక్షత్ర పూజలను ఘనంగా నిర్వహించారు. ఈవో బల్ల నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో రాంబాబు శర్మ వెంకన్న శర్మ వినయ శర్మ దత్తాత్రేయ శర్మ బాలత్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి జన్మ నక్షత్ర పూజలు, అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. స్వామి వారి ఆరుద్ర జన్మ నక్షత్ర పూజలకు విచ్చేసిన భక్తులకు ఆలయంలో ప్రసాద వితరణ చేశారు. సుమారు మూడు వేలమందికి పైబడి భక్తులు స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

# మండలాధికారులకు పట్టని సర్వసభ్య సమావేశం



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** శనివారం మండల కేంద్రమైన అడ్డతీగల లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో ఏవివి కుమార్‌తో పాటు తాసిల్దార్ దొరకయ్య మినహాయిస్తే మరో రెండు మూడు శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు తప్ప మిగతా అన్ని శాఖల నుండి కిందిస్థాయి సిబ్బందిని పంపి తమకేమీ పట్టనట్టుగా మండల స్థాయి అధికారులు వ్యవహరించిన తీరు మండలంలోని ప్రజాప్రతినిధులందరికీ ఆగ్రహం తెప్పించింది. ఈ పరిస్థితిపై స్పందించిన స్థానిక ఎంపీపీ రాఘవతో పాటు జడ్పిటిసి సభ్యుడు మద్దాల వీర్రాజు మండల స్థాయి అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి హాజరుకాని మండల స్థాయి అధికారులు అందరికీ నోటీసులు జారీ చేయాలని తదుపరి సమావేశానికి ఈ పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కుమార్‌ని కోరారు. సర్వసభ్య సమావేశం మూడో తేదీ శనివారం నిర్వహిస్తామని మండలంలో 18 శాఖల అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎనిమిది శాఖలకు సంబంధించిన అధికారులు దుమ్మూకొట్టగా మిగిలిన శాఖలకు సంబంధించి ఒకరిద్దరు తప్ప మిగతా అందరూ కూడా కిందిస్థాయి సిబ్బందిని పంపినట్లు పేర్కొన్నారు. అలాగే కొంతమంది సమావేశానికి వచ్చి సంతకాలు పెట్టి సమావేశం ప్రారంభం కాకుండానే వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. కచ్చితంగా ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఎంపీడీవో సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులకు సూచించారు.

# డ్రగ్స్ రహిత సమాజమే అభ్యుదయం లక్ష్యం



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని లక్ష్యంతో ప్రభుత్వం అభ్యుదయం కార్యక్రమాన్ని రూపొందించిందని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రమైన అడ్డతీ గలలో అభ్యుదయం కార్యక్రమంలో భాగంగా స్థానిక యువత మరియు సర్కిల్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు సిబ్బందితో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ సెంటర్ నుండి సీతపల్లి జంక్షన్ వరకు డ్రగ్స్ వద్దు బ్రో అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అలాగే డ్రగ్స్ వినియోగం రవాణా వంటి నేరాలకు పాల్పడరాదని సూచించారు. డ్రగ్స్ వల్ల అలవాటు పడిన వారితోపాటు వారి కుటుంబాలు కూడా చిన్నాభిన్నమవుతాయని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగించే వారికి మాదక ద్రవ్యాలు చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో సర్కిల్ పరిధిలోని అడ్డతీగల ఎస్సై వినోద్‌తో పాటు వై రామవరం ఎస్సై పృథ్వీ, డి కొత్తూరు ఎస్సై పార్థసారథి, గంగవరం ఎస్సై వెంకటేష్, ఇతర పోలీసు సిబ్బంది, స్థానిక యువత విద్యార్థులు పాల్గొన్నారు.